# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :ఆదివారం 04 మే 2025

DIGITAL EDITION




## మోదీతో ఒమర్ అబ్దుల్లా తొలి భేటీ

ప్రజా గొంతుక డెస్క్ జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా శనివారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన తర్వాత వారిద్దరూ భేటీ కావడం ఇది తొలిసారి.ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమావేశం సుమారు 30 నిమిషాలపాటు కొనసాగినట్లు సమాచారం. పహల్గామ్ ఉగ్రదాడి, జమ్మూకశ్మీర్‌లో అనంతర పరిస్థితులపై మోదీ, ఒమర్ అబ్దుల్లా చర్చించినట్లు తెలిసింది.

# పేదలకు ఇందిరమ్మ ఇండ్లు.

ప్రజా గొంతుక డెస్క్ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలని.. దీనిలో మరో మాట లేదుని మంత్రి పొంగులేటి అన్నారు.మేరకు మంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు కేటాయింపులో తప్పు జరిగిందని చెబితే చాలు.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ ఇస్తామని.. దానికి ఫోన్ చేసి వివరాలు చెప్పండని మంత్రి అన్నారు. గృహనిర్మాణ శాఖకు మంచి పేరు తేవాలని ఇంజినీర్లను కోరుతున్నానన్నారు.కాగా, ఇల్లు కట్టుకునేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం



పేదలకు రూ.5 లక్షలు ఇవ్వనున్నట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే, కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇల్లు కేటాయిట్కస్తున్నారని పలు ప్రాంతాల్లో ప్రజలు ఆందోళన చేస్తున్నారు. మరికొన్ని చోట్ల ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని వేరే వాళ్లకు ఇస్తున్నారంటూ రోడ్డెక్కుతున్నారు.

## తెలంగాణ హైకోర్టుకు వేసవి సెలవులు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ హైకోర్టుకు ఈ నెల 5 నుంచి జూన్ 6వ తేదీ వరకు వేసవి సెలవులు ప్రకటిస్తూ రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే అత్యవసర కేసుల విచారణ నిమిత్తం వేసవి సెలవుల ప్రత్యేక ధర్మాసనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.మే 7, 14, 21, 28, జూన్ 4వ తేదీల్లో కోర్టులు కేసుల విచారణ చేపడతాయన్నారు. హెబియస్ కార్పస్, ముందస్తు బెయిల్, ట్రయల్ కోర్టు తిరస్కరించిన వాటిపై బెయిల్ అప్లికేషన్లు, ఇతర అత్యవసర కేసులను సెలవుల్లోని బెంచ్‌ల వద్ద ఫైలింగ్ చేయొచ్చని చెప్పారు. లంచ్ మోషన్ కేసులు, అత్యవసర పిటిషన్ల మెన్షన్ (విచారణ కోరడం)లపై డివిజన్ బెంచ్‌లో సీనియర్ న్యాయమూర్తి నిర్ణయం తీసుకుంటారు.




5 నుంచి హైకోర్టుకు సమ్మర్ హాలిడేస్



## కాంగ్రెస్ పాలనలో రైతు బీమా నిర్వీర్యం !

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి బీఆర్ఎస్ హరీష్ రావు మండిపడ్డారు. రేవంత్ సర్కార్ నిర్లక్ష్య వైఖరి, రైతు కుటుంబాలకు శాపంగా మారుతుందన్నారు. రాష్ట్రంలో అసలు రైతు బీమా పథకం కొనసాగుతున్నదా?లేదా అటకెక్కించారా అనే అనుమానం కలుగుతుందన్నారు.ఏ కారణంతో అయినా, రైతు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ ప్రారంభించిన రైతు బీమా పథకాన్ని రేవత్ ప్రభుత్వం నిర్వీర్యం చేయడం దుర్మార్గమన్నారు



## కాంగ్రెస్ ఒత్తిడితోనే కేంద్రం కులగణన

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ఒత్తిడి చేయడం వల్లే కేంద్రం కులగణన చేసేందుకు నిర్ణయించిందని, ఇది రాహుల్ గాంధీ సాధించిన విజయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.మీడియా మాట్లాడుతూ తెలంగాణలో కులగణన చేసి దేశానికి రోల్ మోడల్‌గా నిలిచామన్నారు. ప్రభుత్వం నిర్ణయాల్లో కులగణనను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కులగణన సర్వే ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలునిచ్చారు.అదేవిధంగా ప్రభుత్వానికి బీసీలు ఎల్లప్పుడూ అండగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశవ్యాప్తంగా కులగణన చేయాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపామన్నారు. కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నా.. పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు ప్రజల ఒత్తిడికి తలొగ్గి అందుకు ఒప్పుకుందని తెలిపారు. రాష్ట్రంలో తాము నిర్వహించిన కులగణనను ఇన్నాళ్లు అపహాస్యం చేసిన బీజేపీ ఇప్పుడు తమ దారిలోకి రావడం సంతోషకర పరిణామమని భట్టి అన్నారు.

## బీఆర్ఎస్ నేతలకు సీతక్క స్ట్రాంగ్ వార్నింగ్



ప్రజా గొంతుక డెస్క్ అవినీతికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో స్కీముల పేరుతో స్కామ్ లు చేశారని అలాంటివారిని వదిలేది లేదన్నారు

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
ఆదివారం 04 మే 2025

# మే 5 నా శివాజీ విగ్రహావిష్కరణ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 03 : మెదక్ జిల్లా. శివంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో ప్రముఖ సంఘ సేవకులు జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత,తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు బండారి గంగాధర్ జన్మదినం సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ మహెూత్సవానికి ఇచ్చేయనున్నకులకు అతిరథ,మహారత, భగీరథ నాయకులు పిల్లుట్ల గ్రామానికి మధ్యాహ్నం 12:30 గంటలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుకుంటున్న బిజేఆర్ యువసేన సభ్యులు.






# పుస్తమట్టేలు అందజేత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 03: మెదక్ జిల్లా.శివంపేట మండలం, పాంబండ గ్రామానికి చెందిన పెద్దగోళ్ళ మల్లేష్ పెద్దగోళ్ల శేకమ్మ కూతురు అఖిల వివాహానికి శివంపేట మండల ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి పుస్తె మెట్టెలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప్ప సర్పంచ్ చింతకడి భూమయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రసిడెంట్ తాటికొండ రాజశేఖర్ గౌడ్, మరియు రైతు సంగాల అధ్యక్షుడు అక్కమొల్ల మైసయ్య యాదవ్, తాటికొండ రాజశేఖర్ గౌడ్,గుమ్మల భాస్కర్, తాటికొండ రమేష్ గౌడ్, దుబ్బ రాజు, తాటికొండ వెంకటేష్ గౌడ్,చాకలి మల్లయ్య, పెద్దోళ్ళ శివులు, కాలకంటి యాదగిరి,నగనోళ్ళ ఆంజనేయులు, మనుక క్రిష్ణ,వడ్ల భాస్కర్,బాబు మియా,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో జడ్ పి హెచ్ ఎస్ దెందుకూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఇటీవల విడుదలైన పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో మధిర మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దెందుకూరు విద్యార్థులు మంచి మార్కులతో ప్రతిభ చూపారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు తెలియజేశారు.పాఠశాల నుండి పబ్లిక్ పరీక్షలు రాసిన 43మంది విద్యార్థులకు గాను 41 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలియజేశారు. ఉత్తీర్ణత చెందిన 41 మంది పిల్లల్లో దోర్నాల భవిత 538 మార్కులు, వడిత్య భార్గవి 535 మార్కులు, పగిడిపల్లి హారిక 524 మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారని ఆయన తెలియజేశారు. ఈ ఫలితాల సాధనలో సహకరించిన పాఠశాల ఉపాధ్యాయినీఉపాధ్యాయులకు,గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దెందుకూరు పాఠశాల నుండి నలభై ఒకటి మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించటం పట్ల పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ దోర్నాల కృష్ణ గ్రామ పెద్దలు మరియు ఉపాధ్యాయులు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు..






# ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు15 రోజులు గడుస్తున్న పట్టించుకునే నాధుడే లేడు రైతులకు అధికారుల జవాబుదారితనం లేదు రాజకీయ పలుకుబడి ఉంటే వెంటనే కొనుగోలు కనీసం మంచినీటి సదుపాయం కూడా ఏర్పాటు లేదు వర్షం భయంతో అన్నదాతలు ఆవేదన అధికారులు దిగొచ్చేంత వరకు ఆందోళన విరమించంబి రైతులు తారం పేరుతో నాలుగు నుండి ఐదు కేజీలు తీయడం ఆపివేయాలి.మధిర పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో రైతులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకోవాలని సిపిఎం పార్టీ బృందం ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పై సమస్యలను గుర్తించిన సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు రైతులు నిర్వహిస్తున్న రాస్తారోకోను ఉద్దేశించి మాట్లాడుతూ రైతాంగం ఇన్ని ఇబ్బందుల్లో ఉంటే అధికారులు ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికైనా మార్కెట్లో తగిన వసతులు ఏర్పాటు చేసి తారం తీయడం వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు రాజకీయ యువతులు లేకుండా రైతులందరిని సమానంగా పంట కొనుగోలు చేయాలని అన్నారు రైతులకు అండగా సిపిఎం పార్టీ ఉంటుందని రైతులకు భరోసా కల్పించారు. పోలీసుల జోక్యంతో ఉన్నత అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇచ్చిన హామీ మేరకు రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మందా సైదులు పట్టణ కార్యదర్శి పడకంటి మురళి డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు పాపినేని రామ నరసయ్య తేలపోలు రాధాకృష్ణ ఊట్ల శంకర్రావు పుచ్చకాయల కిషోర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.





# చలివేంద్రంను ప్రారంభించిన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు.సూరంశెట్టి కిషోర్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుతెలంగాణ ఫాస్టర్స్ అసోసియేషన్ మధిర వారి ఆధ్వర్యంలో పాత చారులు వాహనదారులు మండుటెండల లో మంచినీటి కొరత దాహార్తిని తీర్చే సదుద్దేశంతో రెడ్డి గార్డెన్ ఎదురుగా మెయిన్ రోడ్డు నందు చలివేంద్రం ను ఏర్పాటుచేసి ఈరోజు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రిస్టియన్ అసోసియేషన్ మధిర మండల ప్రెసిడెంట్ డి జోసెఫ్ జై కుమార్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య వైస్ ప్రెసిడెంట్ ఎం నతానియేలు ట్రెజరీ బి ఆర్ సుధాకర్ జాయింట్ సెక్రెటరీ ఇన్ జాషువా పెద్దలు ఎన్ బాబురావు డి ఏసు పాదం ఎర్రగుంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.










# స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు అన్నదాన

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక): గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దాలోనిపల్లి గ్రామంలో స్వయంభూ శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం అమావాస్య రోజున సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా స్వామి కృపతో అన్నదాన కార్యక్రమం అన్నదాతల నుండి దేవస్థాన ఈవో పురేందర్ ఆధ్వర్యంలో అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావించి, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దాతలు :సద్దలోని పల్లి గ్రామానికి చెందిన, నివాసి ఈడికి సుజాత భర్త కీర్తిశేషులు ఈడికి ఆంజనేయులు స్వామివారికిఇచ్చినముక్కుచెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడి అర్చకులు పూజారి కృష్ణయ్య, పూజారి పాండురంగ స్వామి,అ న్నదాన కమిటీ సభ్యులు,స్వామి వారి పూజల్లో పాల్గొన్నారు.

# బీచుపల్లి లో ఘనంగా పూజలు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా శేష పూజలు నిర్వహించారు. సమీపంలోని కృష్ణ పవిత్ర జలాలతో స్వామి వారికి అభిషేకం మంగళహారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వ చ్చిన భక్తులతో దేవాలయం కిటకిటలాడింది.



# వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వడదెబ్బ బారిన పడకుండా జిల్లా ప్రజలు జాగ్రత్తలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక):మండుటెండల వల్ల జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండ ప్రజల్లో అవగాహనను పెంపొందిం చాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారి వారి శాఖల ప్రణా ళి కకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసినవి, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలాచర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు.వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్ర మైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు.












# జై బాపు జై భీమ్ జై సంవిధాన్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావురాజ్యాంగ పరిరక్షణ యాత్ర లో మధిర మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే భారత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం మధిర మండలం సిరిపురం గ్రామం నుండి బయలుదేరి వంగవీడు కృష్ణాపురం గ్రామాల్లో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ను రెండో రోజు విజయవంతంగా చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ లు మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీజి ని ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అంకితం ఇచ్చిన మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాలు భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సంస్కృతిని పెంచి పోషిస్తూ సమాజాన్ని కులమతాలుగా వర్గీకరిస్తూ విష సంస్కృతిని పెంచి పోషిస్తున్న తరుణంలో ఇటువంటి వినాశనకరమైన విధానాలు విధ్వంసకరమైనటువంటి పాలన ఈ దేశానికి అవసరం లేదని భారతదేశం స్వతంత్రం రావడం కొరకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలు ఎంతోమంది వీరులను కోల్పోయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టి దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి చేపట్టడంజరిగిందని దేశాన్ని సమైక్యంగా ఉంచే లౌకికత్వం ఫెడరల్ విధానాన్ని పాటించే కాంగ్రెస్ పార్టీ మాత్రమే భారత దేశంలో ఉన్న ప్రజలందరికీ సమాన అవకాశాలు ఇవ్వగలుగుతుందని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిగా చేసుకుని సమాజానికి ఎటువంటి పరిపాలన అవసరమో ఆ విధంగా అందిస్తామని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాలకే కాకుండా రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ ఉద్యోగ నియామకాలు చేపట్టి కులమత తారతమ్యాలు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థిక అభివృద్ధి పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తూ న్నారని అటువంటి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు

ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణరెడ్డి నిడమానూరు వంశీకృష్ణ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిరువేరు బుచ్చిరామయ్య పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య పులిబండ్ల చిట్టిబాబు వంగవీడు గ్రామ శాఖ అధ్యక్షులు ఓబుల శ్రీనివాసరెడ్డి కృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షులు పోచేపల్లి శంకర్రావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేల్పుల చెంచ య్యా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోచేపల్లి సురేష్ మండల కాంగ్రెస్ నాయకులు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కనపూడి గోపాల్ కొత్తపల్లి నరసింహారావు బాలాజీ గొల్లమందల శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు ఓబుల్ లక్ష్మారెడ్డి భూక్యా రాంబాబు చెరుకురి సురేష్ దర్శి కృష్ణ మరియు గ్రామ శాఖ నాయకులు అనుబంధ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# పదవ తరగతి ఫలితాలలో శాంతినగర్ శ్రీ రాఘవేంద్ర పాఠశాల విద్యార్థుల ప్రభంజనం.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల్ (శాంతినగర్ )పదవ తరగతి ఫలితాల్లో శ్రీ రాఘవేంద్ర హై స్కూల్ కు చెందిన కౌసర్ 578 మార్కులతో వడ్డేపల్లి మండల స్థాయిలో మొదటి ర్యాంకు, జిల్లా స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించింది.

578 మార్కులు సాధించిన చి// కౌసర్ ను %ఽ% 570/600, 566/600, 565/600, 564/600, 564/600, 563/600, 563/600, 560/600.......... మార్కులు సాధించిన విద్యార్థులను జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ మరియు పాఠశాల చైర్మన్ వి. గోవర్ధన్ రెడ్డి అభినందించారు. మొత్తం 77 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 17 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు మరియు 42 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. 100% ఉత్తీర్ణులయ్యారు.ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థులకు, వారి తల్లిదం డ్రులకు, ఉపాధ్యాయ బృందానికి మరియు పాఠశాల యాజమాన్యానికి జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ కుమార్ అభినందనలు తెలియజేశారు .

## గద్వాల జిల్లా సెషన్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి గా ఎన్.ప్రేమలత...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక):శనివారం గద్వాల కోర్ట్ నందు ప్రధాన జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తిగా భాద్యతలు చేపట్టిన ఎన్.ప్రేమలత ని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మర్యా దపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెకు పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. ప్రేమలత గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రధాన జిల్లా మరియు సెషన్ న్యాయమూర్తిగా పనిచేశారు.గద్వాల జిల్లాలో ఈ పదవిలో ఉన్న కె. కుషా బదిలీ కావడంతో ఆమెను ఈ స్థానానికి నియమించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ వాదులు,అధికారులుహాజరయ్యారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి....

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక):ేఉదయం 8:00 గంటలకు డీకే. బంగ్లాలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమాన్నీ ప్రారంభించడానికి బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి హాజరుకా నున్నారు..కావున బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు,పట్టణనాయకులు,కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై రక్తదాన శిబిరంలో పాల్గొనాలని టి రామాంజ నేయులు,బిజెపి జిల్లా అధ్యక్షుడు ఒక ప్రకటనలో తెలిపారు.



## బహుమతి అందుకున్న తాళ్లూరి డేవిడ్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు తల సేమియావ్యాధిగ్రస్తులకు బ్లడ్ డొనేషన్ క్యాంపులు పెట్టడం ద్వారా తల సేమియా సొసైటీ వారు మరియు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రాఘవరం రెడ్డి చేతుల మీదుగా బహుమతి అందుకున్న జనసేన పార్టీ మధిర నియోజకవర్గం నాయకులు తాళ్లూరి డేవిడ్.ఈ సందర్భంగా తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా మానవసేవే మాధవ సేవ దృక్పథంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి తల సేమియా బాధితులను ఆదుకోవాలని తల సేమియా వ్యాధిగ్రస్తులకు 15 రోజులకి రక్తం మార్పిడి చేయకపోతే వారి ప్రాణాలకి ప్రమాదం ఉంటుందని డాక్టర్లు సూచించిన ప్రకారంగా తల సేమియా బాధితులను ఆదుకోవటానికి మధిర జనసేన పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎన్నో బ్లడ్ డొనేషన్ క్యాంపులో పెట్టి తల సేమియా బాధితులను ఆదుకుంటూ తల సేమియా బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ రూపంలో వారి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.



## రామభక్తునికి ఘన సత్కారం

### -బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గ ఐయిజ మండల కేంద్రంలో జోగులాంబ జిల్లా ధూప దీప నైవేద్య జిల్లా అధ్యక్షుడు చక్రవర్తి ఆచార్యులు గత పదిహేను సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి సందర్భంగా తమ భక్తిశ్రద్ధలతో 36000 116 బియ్యపు గింజలపై శ్రీరామ నామాన్ని లిఖించడంతో ఐదు లక్షల శ్రీరామ నామాన్ని పూర్తి చేసినందుకు చక్రవర్తి చార్యులు నిరంతరం రామనామ స్మరణ ధ్యేయంగా సనాతన ధర్మాన్ని హిందూ ధర్మాన్ని ప్రజలలోకి నిరంతరం తీసుకువె ళ్లడానికి తనకు ఉన్నటువంటి సమయా న్ని నిరంతరం కేటాయించి ధూప దీప నైవేద్య లో భాగంగా ఎంతో మంది అర్చకులను మేల్కొలుపుతూ సనాతన ధర్మాన్ని ఎల్లవేళలా ప్రజలకు భక్తులకు చేరవేస్తూ ఉండాలని సూచిస్తూ మమేక మై హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నందుకు జోగులాం బ జిల్లా ధూప దీప నైవేద్య జిల్లా అధ్యక్షు డు చక్రవర్తి చారి లకు పూలమాలలు తలపాకతో ఘనంగా సత్కారం చేసిన జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు గోపాల్ కృష్ణ, నాగరాజు. వెంకటాచార్యులు నాగభూషణ శర్మ, లక్ష్మణ గౌడ్ అశోక్. గోపాల్, రిపోర్టర్ అమర్, సతీష్లు తదితరులు పాల్గొన్నార

## రాఘవేంద్ర స్వామి దేవాలయంలో వేద పండితులకు సన్మానం...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక)"జగద్గురు శ్రీ మద్వాచార్య మూల మహా సంస్థానం శ్రీమత్ ఉత్తరాది మఠాదీశులైన శ్రీశ్రీశ్రీ 1008 సత్యాత్మ తీర్థస్వాముల వారి 30వ సంవత్సర పీఠాధిరోహణ పట్టాభి షేకం తమిళనాడు రాష్ట్రంలోని విల్లుపురం జిల్లా తిరుకోయుళ్లూరు నందు పినాకిని నదీతీరంన శ్రీ త్రివిక్రమదేవుని, శ్రీ స్వయంభూ దుర్గాదేవి, శ్రీ మూల ద్విగ్విజయ రామ సీతాదేవి, శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీశ్రీశ్రీ రఘోత్తమ తీర్థుల, శ్రీ సత్య ప్రమోద తీరుల సన్నిధాన ములో వేలాది మంది భక్తుల సమక్షంలో నేడు జరుగుతున్నది. పై కార్యక్రమాన్ని పురస్క రించుకొని నేడు జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయం భీంనగర్లో, "ఆయుష్ హెూమం, వేద పండితుల సన్మానం, ప్రభుత్వ ఆసుపత్రిలో పేదరోగులకు అన్నదాన కార్యక్రమము చేసినారు. గద్వాలకు చెందిన స్వర్గీయ చౌక్సిస్ వెంకట్రావ్ అద్వకేట్, ధర్మపత్ని స్వర్గీయ శ్రీమతి చౌక్సిస్ కమలమ్మగారి జ్ఞాపకార్థం వారి కుమారులు ఆద్వర్యంలో డా!! సి. కిషన్ రావు, డా!! సి. రామారావు, సి. లక్ష్మణ్ రావు, సి. గురురాజ రావు, ఐఎఫ్ఎస్సిఇండియన్ ఫారీన్ సర్వీస్, సి. గోపాల్రావు, సి. భీమ్ సేన్ రావు, అద్వకేట్, గద్వాల జిల్లాలో ని అన్ని దేవాలయల అర్చకులు, పండితులను సన్మానించినారు. ఇట్టి కార్యక్రమములో అర్చకులు శ్రీ మణూర్ ప్రసన్నాచార్య, ప్రమోదచార్య, భీమ్ సేనాచార్య, ముకుందచార్య, ప్రాణేశాచార్య, నరేషాచార్య, శ్రీవత్సవ ఆచార్య, మార్కండేయ వెంకటేశచార్య, శ్రీ వెంకటేశ చార్య వాడాల, రాఘవేంద్ర చార్య, శ్రీ అక్షయచార్య తదితర దేవాలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.








నిజాన్ని నిర్భయంగా నిస్వార్థంగా తమ గళంతో, కలంతో సృజనతో, నేర్పుతో, ఓర్పు, సహనంతో ప్రజలను చైతన్య పరుస్తూ సమయనిర్మాణం కొసం కృషి పట్టుదలతో పాత్రికేయ వృత్తిలో ఉంటూ పత్రిక లకు జీవం పోస్తూ అక్షరానికి ఉన్న శక్తిని అక్షరాలా నిజం చేస్తూ నిర్భయంగా స్వేచ్ఛగా సిరా చుక్కలతో నిజాలకు జీవం పోస్తున్న జర్నలిస్టులకు ప్రపంచ పత్రికా దినోత్సవం సందర్భంగా మీ... బంట్రోతు రామాంజ నేయులు జర్నలిస్టు ప్రతి ఒకరికి శుభాకాంక్షలతో... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక ):



## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం అసోసియేషన్ డైరీ 2025 ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :

– తెలంగాణ రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారావు శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం అసోసియేషన్ డైరీ – 2025ను హైదరాబాద్‌లోని సచివాలయంలో అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ గిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్,ఇతర కార్యవర్గ సభ్యులు, డిప్యూటీ రిజిస్ట్రార్లు (డీఆర్‌లు), సచివాలయ ఉద్యోగులు పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి ఈ సందర్భంగా మాట్లాడుతూ, సచివాలయ ఉద్యోగుల కృషిని కొనియాడారు మరియు సంస్థ అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందించనున్నట్లు హామీ ఇచ్చారు.

## కలెక్టర్ బి. యం. సంతోష్ కుమార్ జిల్లా సెషన్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తికి...

మర్యాదపూర్వకంగా మొక్క అందజేశారు,
కొత్తగావచ్చిన జిల్లా సెషన్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక):



శనివారం గద్వాల కోర్ట్ నందు ప్రధాన జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తిగా భాద్యతలు చేపట్టిన ఎన్.ప్రేమలత ని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మర్యా దపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెకు పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. ప్రేమలత గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రధాన జిల్లా మరియు సెషన్ న్యాయమూర్తిగా పనిచేశారు.గద్వాల జిల్లాలో ఈ పదవిలో ఉన్న కె. కుషా బదిలీ కావడంతో ఆమెను ఈ స్థానానికి నియమించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ వాదులు,అధికారులుహాజరయ్యారు.



## శ్రీ శ్రీ లక్ష్మీ వైకుంఠ నారాయణ స్వామి దేవాలయ పాలక మండలిప్రమాణ స్వీకారోత్సవలో

పాల్గొన్న ఎఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం లోమొదట గా మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమా లవేసి అక్కడి నుండి భారీ ఊరేగింపుతో బయలుదేరడం జరిగినది.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంపత్ కుమార్ జిందాబాద్ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేయడం జరిగినది. తదనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమా లవేసి అక్కడి నుండి శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వైకుంఠ నారాయణస్వామి దేవాల య పాలకమండలి ప్రమాణ స్వీకా రోత్సవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ ధర్మకర్తలకు మరియు చైర్మన్ లకు శుభాకాంక్షలు తెలియప రిచారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, ఆయా మండల అధ్యక్షులు ఆలయ చైర్మన్లు, ధర్మకర్తలు, డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ, పార్శి, జైన, దళిత, గిరిజన, ఆదివాసి బహుజన ప్రజలారా ఇప్పటికైనా మేలు కోండి,

నూర్ భాషా/ దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం మరియు ఆల్ ఇండియా ముస్లిం ఎస్సీ రిజర్వేషన్ ఫోరం జాతీయ అధ్యక్షులు షేక్ సత్తార్ సాహెబ్
ప్రజాగొంతుక (హైదరాబాద్ ప్రతినిధి మే 3)

బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం క్రైస్తవ బౌద్ధ పార్సి, జైన గిరిజన ఆదివాసి, ప్రజలారా నిద్రనుండి లేవండి, పరివర్తన చెందండి. ఇది మూడు వర్ణాల వ్యవస్త వల్ల జరుగుతున్న వివక్ష అని గ్రహించండి. ఓట్లు అడిగేటప్పుడు హిందువులు అందరూ ఒకటే అని ప్రచారం చేస్తూ అధికారం లోకి వచ్చిన తరువాత బిజెపి, ఆర్ ఎస్ ఎస్, భజరంగ్ దళ్, హిందువిశ్వపరిషత్ మత ఛాందసులు మానవత, మానవత్వాన్ని మరిచి దళితులపై చేస్తున్న ఈ దుర్మార్గపు దాడులను అందరూ ఖండించండి. దాడులకు పాల్పడిన ఈ గుండాగాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టండి. కఠినమైన శిక్షలు పదేవిధంగా న్యాయస్థానాలను ఆశ్రయించండి. ఓట్లు అనే ఆయుధంతో వీరికి బుద్ధి చెప్పండి. మార్పు తీసుకు రాండి. బహుజనులారా హిందువులు అంటే కేవలం 3 వర్ణాలవారే అని గ్రహించండి. పరివర్తన చెందండి. మిగిలిన వారు పేరుకే హిందువులు అని గ్రహించండి. అందరి శ్రేయోభిలాషి షేక్ సత్తార్ సాహెబ్, జాతీయ అధ్యక్షులు ఆల్ ఇండియా దళిత ముస్లిం ఎస్సి రిజర్వేషన్ ఫోరం, హైదరాబాద్.ప్రభుత్వం ఈ గుండాలను అరెస్టు చేసి కోర్టుకు తరలించి కఠినంగా శిక్షించండి.



ప్రజా గొంతుక

ఆదివారం 04 మే 2025

# నీట్ పరీక్ష బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా పోలీసు అధికారులతో నీట్ పరీక్ష బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. 4వ తేదీ ఆదివారం జరగనున్న నీట్ (యూ.జి) పరీక్ష దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా కేంద్రం లో ఉన్న పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు ఎస్పీ తెలిపారు. నీట్ (యూ.జి) పరీక్ష నిర్వహణ , బందోబస్తు ఏర్పాట్ల పై శనివారం జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో పోలీస్ అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న ఈ పరీక్ష కేంద్రంలోనికి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను అనుమ తించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రం లో పరీక్షలు జరిగే బాలికల ఉన్నత పాఠశాల (ఓల్డ్ బస్ స్టాండ్) బాలుర ఉన్నత పాఠశాల ( పారాడైస్ ఫంక్షన్ హాల్) మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల (కోట/ ఎం ఏ ఎల్ డి డిగ్రీ కళాశాల) లో 1,029 మంది అభ్యర్థులు హాజరుకానున్నారనీ , ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్, /(144) సెక్షన్ అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడానికి వీలులేదని, 100 మీటర్స్ వపల ఉన్న అన్నీ జిరాక్స్ షాప్ మూసివేయాలన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకొని వెళ్లరాదన్నారు. అన్నీ పరీక్ష కేంద్రాలు సిసి కెమెరాల పర్యాయవేక్షణలో ఉంటాయన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని, పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని, కేంద్రాల దగ్గర పటిష్ట బందోబస్తు నిర్వహించడం తో పాటు పకడ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు సూచనలు:అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, 2- పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, 1- పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు.అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల యొక్క ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించకూడదని తెలియజేశారు. షూస్, సాక్స్, బెల్ట్, బంగారు,వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని సూచించారు. ఫుల్ షర్ట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలి. ట్రాన్స్పరెంట్/ పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అడ్మిట్ కార్డ్ నందున్న సూచనలు పాటిస్తూ.. పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని ఎస్పీ అభ్యర్థులు సూచనలు చేశారు. ఈ సమీక్షలో డి ఎస్పి వై.మొగిలయ్య, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, ఆర్ . ఐ వెంకటేష్, గద్వాల్ టౌన్, మల్దకల్, ధరూర్ ఎస్సై లు తదితరులు ఉన్నారు.



# సీసీరోడ్డుపనులను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డ్ (లక్కారం) హెచ్ఎండితో మంజూరైన సిసి రోడ్డు పనులను చౌటుప్ప వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల జనసేన రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ చౌటుప్ప మున్సిపాలిటీలో ఉన్న ఎలాంటి సమస్యనైనా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రస్తుత వేసవి కాలంలో కూడా త్రాగునీటి సమస్య రాకుండా మిషన్ భగీరథ పథకం ద్వారా చౌటుప్పల మున్సిపాలిటీ కి ఎక్కువ నీటిని తరలించేందుకు సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, పట్టణ అధ్యక్షులు నరసింహ గౌడ్ షాదిఖాన చైర్మన్ ఎండి కరీం మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు కచరకుంట్ల రాంరెడ్డి గుండెబోయిన రవి కుమార్ నందగిరి భీమయ్య గుండెబోయిన నరసింహ నందగిరి ఐలయ్య యాదయ్య పాశం శ్రీను బద్రి బాలరాజు ఎర్ర శంకర్ రేఖ మల్లేష్ ఎజాజ్ పాషా ఆముదాల సత్యనారాయణ పాలెం సుమన్ గౌడ్ దొమ్మాటి దయాకర్ రెడ్డి గోపనబోయిన మల్లేష్ యాదవ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ కామిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



# అమ్మ నాన్న అనాదాశ్రమానికి 25 వేలు అందజేసినఆర్లమనోజ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న ఆర్ల మనోజ్ కుమార్ విద్యార్థి తాజాగా వచ్చిన పదో తరగతి ఫలితాల్లో 576 మార్కులు సాధించి చౌటుప్పల్ మండలం మొదటి ర్యాంకు వచ్చినందున స్కూల్ యాజమాన్యం విద్యార్థి మనోజ్ కుమార్ కు 25 వేల రూపాయలు బహుమతిగా ఇచ్చారు. విద్యార్థి మనోజ్ కుమార్ ఉదార స్వభావం కలవాడై అట్టి బహుమతిగా వచ్చిన 25 వేల రూపాయలను స్థానిక అమ్మానాన్న అనాథాశ్రమం కు నిత్యావసర సరుకులు ఆశ్రమ నిర్వాహకులు గట్టు శంకర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్ తల్లిదండ్రులు ఆర్ల జంగయ్య మంజుల వినయ్ కుమార్ స్నేహ ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవిబి కృష్ణారావు ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మరియు ఆశ్రమ నిర్వాహకులు గట్టు శంకర్ పాల్గొన్నారు.

# పదవ తరగతిలో సత్తా చాటిన ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినిలు

ప్రజా గొంతుక /మల్యాల



మల్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత (బాలికల) పాఠశాలలో ఇటీవల విడుదలైన 10 వ తరగతి ఫలితలలో 100% ఉత్తీర్ణత సాధించి సత్తా చాటిన విద్యార్థినిలు ఎస్.కే అఫరా 552,వర్ష శ్రీ 549,షణ్ముఖ ప్రియా 535,వైశాలి 523,లహరి 514,అలేఖ్య 512,శ్రావణి 506,ఎం.డీ సుహానా 501,మానస 500,ల మార్కులతో సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వారిని అభినందించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా కుసుమాలు విరిసినప్పుడు, అది విద్య యొక్క నిజమైన అర్థం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, మంచి మార్కులు సాధించి, ఉన్నత విద్యనభ్యసించిన విద్యార్థులు సమాజానికి ఒక మంచి ఆదర్శం. ఈ పాఠశాలలు పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా కుసుమలు విరిసినప్పుడు, అది విద్య యొక్క నిజమైన అర్థం. ప్రభుత్వ పాఠశాలలు పేద విద్యార్థులను ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దడానికి దోహదపడుతున్నాయన్నారు.

# ఘనంగా ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వలిగొండ మే 3 ప్రజా గొంతుక ప్రతినిధి.




ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శిలు మారోజు నరసింహాచారి, సుద్దాల సాయికుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో యువకులను సమీకరించి వీరోచితమైన పోరాటం చేసిన ఏకైక యువజన సంఘం ఏఐవైఎఫ్... భగత్ సింగ్ స్ఫూర్తిని నింపుకొని నేటికీ అనేకమైన ఉద్యమాలు చేస్తూ,విద్య, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమగ్ర యువజన విధానం కోసం, ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను రూపొందించి, అమలు చేయాలని అన్నారు, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఏ ఐ వై ఎఫ్ పోరాటాలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో భూష శివ, చంద్రమౌళి, పూదూరు నరేష్ బాలగోని మచ్చగిరి ఎంగేజ్ ప్రశాంత్ ఉయ్యాల మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు

# జనగణన, కులగణన చారిత్రాత్మక నిర్ణయం బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర మంత్రిమండలి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం చాలా గొప్పది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం జనగణన, కులగణన చేపడతామని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని, కులగణనతో దేశంలోని అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కేంద్రం నిర్ణయానికి ప్రజలు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తుంటే.. కాంగ్రెస్ మాత్రం ఈ విజయం తమదే అంటూ గొప్పులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. 60 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ కులగణన ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే కులగణన, జనగణనలో ప్రపం చంలోని వివిధ దేశాల్లో ఉండే భారతీయులందరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.



# నూతనసీఐనిమర్యాదపూర్వకంగా కలిసిన

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట





నర్సంపేట పట్టణ నూతన సీఐగా పదవి బాధ్యతలను చేపట్టిన లేతాకుల రఘుపతి రెడ్డి గారిని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించిన నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ అయూబ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు దూదేల సాంబయ్య, వేముల సారంగం, నర్సంపేట పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నాంపల్లి వెంకటేశ్వర్లు,నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, 13వ వార్డు ఇంచార్జ్ శ్రీరామోజ్ మురళీ, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గండి గిరి, నాగుర్లపల్లి మాజీ సర్పంచ్ రాజహంస, 1వ వార్డు అధ్యక్షులు లాక్కార్స్ రమేష్, 5వ వార్డు అధ్యక్షులు పున్నం నరసింహారెడ్డి, 8వ వార్డు అధ్యక్షులు గిరగని రమేష్, 20వ వార్డు అధ్యక్షులు రామగౌని శ్రీనివాస్, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, 5వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, ఎరుకల రమేష్, హిందు రాజు, దేశి సాయి పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ బెట్టింగుకు. దూరంగా ఉండాలి

సుక్క శ్రీకాంత్ భువనగిరి మే 3 ప్రజా గొంతుక ప్రతినిధి




యువత ఈ మధ్యకాలంలో డ్రగ్స్కు అలవాటు పడి ప్రాణాలు మీదికి తెచ్చుకుంటున్నారని బెట్టింగ్ లకు దగ్గరయి కన్నవారికి బాధను మిగులుస్తున్నారని భువనగిరి బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు సుక్క శ్రీకాంత్ అన్నారు శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ యువత బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చెడు అలవాటుకు దూరంగా ఉండాలని అన్నారు చెడు అలవాట్లకు పాల్పడే వారిని పోలీస్ అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కర్రెగుట్టల్లో తక్షణమే కగార్ ఆపరేషన్ ను నిలిపివేయాలి

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి లింగయ్య
ప్రజా గొంతుక న్యూస్,(మే3) సూర్యాపేట:



కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చ జరిపి తక్షణమే కర్రెగుట్టల్లో కగార్ ఆపరేషన్ ను నిలిపివేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి లింగయ్య శనివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అయిన జీవించే హక్కును కాలరాయడం అన్యాయం అన్నారు. కగార్ ఆపరేషన్ పేరుతో నక్సల్స్ ను నిర్మూలించాలనే కేంద్ర ప్రభుత్వ వైఖరి సరికాదని అన్నారు. గతంలో మావోయిస్టుల ప్రతినిధి రూపేష్, ఇటీవల అభయ్ పేరుతో చర్చలకు సిద్ధమన్నా కానీ కేంద్ర ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం సముచితం కాదన్నారు.కగార్ ఆపరేషన్ పేరుతో వేలాది మందిని పోలీస్ బలగాలను మోహరించి పరిసప్రాంతాల ఆదివాసీలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించడం శోచనీయమని తెలిపారు. మావోయిస్టులతో చర్చలు జరపాలని తెలంగాణ ప్రభుత్వం సుముఖంగా ఉండటం, కేంద్రానికి లేఖ రాయడం హర్షనీయమన్నారు. తక్షణమే మావోయిస్టులు కేంద్ర ప్రభుత్వం మధ్య శాంతి సుహృద్భావ వాతావరణం ఏర్పడేలా చర్చలు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య...

ప్రజాగొంతుక (పాపన్నపేట మే 3)




ఉరి వేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన బోడ యాదయ్య (48) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.గత కొంత కాలంగా మద్యానికి బానిసగా మారాడు.మద్యం మత్తులో ఇంట్లో గొడవ పడేవాడు.జీవితం పై విరక్తి చెందిన యాదయ్య శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదైందని ఎస్సై పేర్కొన్నారు.

# మానవతాధృక్పథంతో రోగులందరికీ సీఎంఆర్ఎఫ్

పలువురికి చెక్కులను అందించిన కేఎల్ఆర్.
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



సీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు ఆర్థికంగా చేయూత నందిస్తున్నాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.నియోజకవర్గంలో పలువురికి సీఎంర్ఫ్ చెక్కులను తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కేఎల్ఆర్ అందజేశారు.ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... అనారోగ్యంతో ఆస్పత్రి పాలై అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కొంత స్వాంతన పేద కుటుంబాలకు కలుగుతుందని లక్ష్మారెడ్డి చెప్పారు.ముందు నుంచే ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరూ శ్రద్ధ పెట్టాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రోకర్ వ్యవస్థ లేకుండా నేరుగా పారదర్శకంగా ఆన్ లైన్ ద్వారా రోగుల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతున్నాయని కేఎల్ఆర్ అన్నారు.పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత రోగులందరికీ మానవతాధృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అందిస్తుందని కిచ్చెన్నగారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, అన్ని సెల్ ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# కేతేశ్వర్ మహారాజ్ సేవలు చిరస్మరణీయం

యువతకు సనాతన ధర్మ విలువలు నేర్పించడంలో కేతేశ్వర్ మహారాజ్ సేవలు చిరస్మరణీయం - శ్రీరాములు అందెల
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రజాభవన్ లో ఈరోజు భాగ్యనగర్ మరియు సికింద్రాబాద్ రాజ్ పురోహితుల సమాజం ఆధ్వర్యంలో శ్రీ కేతేశ్వర్ మహారాజ్ పుణ్యతిధి సందర్భంగా నిర్వహించినటువంటి సమారోహంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కేతేశ్వర్ మహారాజ్ గారు ప్రజలకు ధార్మిక మార్గదర్శకులుగా నిలిచారని.. వేదాలు, శాస్త్రాలు, పురాణాలు తదితర హిందూ గ్రంథాలలో ఆయనకు విశేష పాండిత్యం ఉందని తెలిపారు. సమాజంలోని యువతకు సనాతన ధర్మ విలువలు నేర్పించడంలో వారు కీలక పాత్ర పోషించారని, సమాజా ఐక్యత కోసం వారు అనేక గ్రామాలలో, పట్టణాలలో సత్సంగాలు సామూహిక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి సామాజిక బంధాన్ని బలపరిచారని అన్నారు. సమాజంలో అవసరమైన వారికి సహాయం చేయడమే లక్ష్యంగా పని చేశారని కొనియాడారు. మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అనేకమంది యువకులు ధార్మిక మార్గంలో అడుగులు వేశారని సేవలు మరియు జీవన మార్గం రాజ్ పురోహిత్ సమాజానికే కాదు భారతీయ సంస్కృతికి కూడా గొప్ప ఆస్తి అని, ఈ సందర్భంగా కేతేశ్వర్ మహారాజ్ ని స్మరించుకోవడం మరియు ఆయన ఆదేశాలను పాటించడం అందరి బాధ్యతగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రాజ్ పురోహిత్ సమాజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫెయిల్ అయ్యానని పూజ శ్రీ ఆత్మహత్య

పూజశ్రీ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన సబితా ఇంద్రారెడ్డి ..
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలోని దెబ్బడగూడ గ్రామానికి చెందిన మల్లెపల్లి.జగన్ కుమార్తె కీర్తిశేషులు మల్లెపల్లి.పూజశ్రీ ఇంటర్ లో ఫెయిల్ అయ్యానని మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి రెండు రోజుల క్రితం ఆత్మహత్య కు పాల్పడ్డ విషయం పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు .సబితా ఇంద్రారెడ్డి పూజశ్రీ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు.తో పాటు దెబ్బడగూడ మాజీ సర్పంచ్ దేరంగుల జంగయ్య,పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి,ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,బడంగ్ పెట్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి,దాసర్లపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్,డైరెక్టర్ పొట్టి ఆనంద్,పిట్టల పాండు,యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి,చంద్రశేఖర్,నాయకులు బండ నర్సింహ,కంద నర్సింహ,రాఘవేందర్,శ్రీను,రాఘవేందర్ గౌడ్,తుకారం,ముఖీం తదితరులు ఉన్నారు.

# పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలుతెలియజేసిన...


తెలంగాణఉద్యమకారుడు గుమ్మ గోవర్ధన్.
ప్రజా గొంతుక ప్రతినిధి మే,03.జోగులాంబగద్వాల జిల్లా.



ప్రజాస్వామ్యానికినాలుగోస్తంభంలాఉంటూ,ప్రజాసమస్యలనులేవనెత్తుతూ,ప్రభుత్వబాధ్యతనుగుర్తుచేసేదేపాత్రికేయం. పత్రికా స్వేచ్ఛను హరించడం అంటే ఈ సమాజాన్నిఅంధకారంలోకి నెట్టివేయడమేనని పత్రికా రంగంలో విశేష సేవలందిస్తున్నపాత్రికేయమిత్రులందరికీమరియుజర్నలిస్టుమిత్రులకు ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినతెలంగాణ ఉద్యమకారుడు గుమ్మ గోవర్ధన్.

# బిజెపి మండల అధ్యక్షుడిగా కంద్రపు త్రినాథ్ రెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా దుమ్ముగూడెం గ్రామానికి చెందిన కంద్రపు త్రినాద్ రెడ్డి ని నియమిస్తూ పార్టీ అధిష్టానం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కంద్రపు త్రినాథ్ రెడ్డి మాట్లాడుతూ మండల అధ్యక్ష పదవికి ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా దుమ్ముగూడెం మండలంలో భారతీయ జనతా పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకొని మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనకు మండల అధ్యక్ష పదవి రావడానికి అన్ని విధాలా సహకరించిన జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మకి, ఇతర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# మంత్రాల చెరువు సందర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువును ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. చెరువు చుట్టూ రెండున్నర కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించి, అక్కడి సమస్యలను పరిశీలించారు. ఫెన్సింగ్ ధ్వంసమై ఉండటం, వీధిదీపాలు పనిచేయకపోవడం, చెరువులో గుర్రపుడెక్క ఉండటం వంటి సమస్యలను గుర్తించారు.చెరువు కొంత భాగం ఎండిపోయినందున పూడికతీత పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పై సమస్యలన్నింటినీ 15 రోజుల్లోపు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ మరియు సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జ్ఞానేశ్వర్ , మరియు డి ఈ , పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.





## గిరిజనుల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు విజయ్

ప్రజా గొంతుక మే 3 డివిజన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండపై చర్య తీసుకోవాలి!26-04-2025న జరిగిన 'రెట్రో' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ చేసిన వ్యాఖ్యలు గిరిజనుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి. “500 సంవత్సరాల క్రితం వారు బుద్ధి లేకుండా కొట్టుకున్నారు” అనే వ్యాఖ్యలతో పాటు, ఉగ్రవాదులతో పోల్చేలా మాట్లాడటం అసహ్యకరమైనది, హేయమైనది. ఈ వ్యాఖ్యలు %ూజ/ూ% అట్రాసిటీ చట్టం ప్రకారం శిక్షార్హమైనవి. గిరిజన సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ తరఫున కొండమల్లెపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది...

## రైతుసంఘంజిల్లామహాసభలనుజయప్రదంచేయాడి

మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య
ప్రజా గొంతుక మే 3 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




దమ్మపేట:ఈనెల 25,26 న జరగనున్న అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘ జాతీయ కమిటీ కన్వీనర్ కచ్చేల రంగారెడ్డి,ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ప్రజలకు పిలుపునిచ్చారు.దమ్మపేట మండలం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం వద్ద అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా మహాసభ విజయవంతం పై ఆహ్వాన కమిటీ ఎన్నిక నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ కమిటీ కన్వీనర్ కెచ్చేల రంగారెడ్డి,ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య లు మాట్లాడుతూ.జాతీయ మార్కెటింగ్ విధానాలది పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయని.సామాన్య ప్రజలకు ఏది అందుబాటులో లేదని,రాష్ట్ర వ్యవసాయ రంగానికి తీరని లోటు అని రాష్ట్ర వ్యవసాయ కూలీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరైన వేతనం చెల్లించకపోవడం వలన ఇతర రాష్ట్రాలకు వెళ్లి వెట్టి చాకిరి చేసే పరిస్థితి నెలకొంది అని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇతర రాష్ట్రాలకు వెళ్లి వలస పని విధానాన్ని అరికట్టి రాష్ట్రంలోనే వ్యవసాయ కూలీలకు సరైన కూలి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాలకు వలస పనులకు వెళ్లి 700 మంది కూలీలు చని పోవటం జరిగింది. ఇంటి యజమాని చనిపోవడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం బహుళ జాతీయ కంపెనీలకు సొత్తుగా మారాయని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ పది సంవత్సరాల పరిపాలన నియంత పాలనైందని,ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారు.గెలిచిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం కాలేదన్నారు.ఈ దుర్మార్గమైన పాలన రాష్ట్రంలో జరుగుతుందని దుయాపట్టారు.ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం సి ఎల్ సి రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రవి,జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి కిషోర్,ఆమర్లపూడి రాము,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ జై బాపుజైసంవిధాన్ర్యాలీకిమంచి స్పందన

హరిపిరాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బొర్రా జ్ఞానేశ్వర్
ప్రజా గొంతుక /జయశంకర్ భూపాలపల్లి జిల్లా



పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల హరిపిరాల గ్రామంలో “జై భీమ్ జై బాపు జై సంవిధాన్” పేరుతో నిర్వహించిన ర్యాలీకి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “రాజ్యాంగాన్ని రచించిన డా. బి.ఆర్. అంబేద్కర్‌పై బీజేపీ నేతలు అవమానకర వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయం. అంబేద్కర్ ఆశయాలు దేశానికి మార్గదర్శకాలు. అలాంటి మహానేతను విమర్శించడం రాజ్యాంగాన్ని తక్కువ చేయడమే,” అని వ్యాఖ్యానించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల కోసం కట్టుబాటుగా పని చేస్తోందన్నారు. రాష్ట్రంలో చేపట్టిన కుల గణన విధానం కేంద్ర ప్రభుత్వానికి కూడా మార్గదర్శకంగా నిలిచిందని, దీనివల్ల రాష్ట్రానికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందని తెలిపారు.రాహుల్ గాంధీ ప్రారంభించిన “జై భీమ్ జై బాపు జై సంవిధాన్” యాత్రను ప్రజల్లో రాజ్యాంగ అవగాహన పెంపొందించేందుకు గణనీయమైన ప్రయత్నంగా పేర్కొన్నారు. బీజేపీ చేస్తున్న రాజ్యాంగ మార్పుల ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, మండల అధ్యక్షుడు సంతోష్, బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, పిఏసిఏస్ చైర్మన్ హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## “నమ్మింది ప్రభుత్వాన్ని... నిలిచింది ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ”

అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబానికి సీఎం సహాయ నిధి ద్వారా రూ.2.50 లక్షల జీవనాధారమైన సహాయం రాజేంద్రనగర్, మే 3(, ప్రజా గొంతుక)



నియోజకవర్గంలోని నర్కూడ గ్రామానికి చెందిన పయల మల్లేష్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబం ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యంలో, వైద్యం భారంగా మారింది. ఈ నేపథ్యంలో మల్లేష్ కుటుంబం సీఎం సహాయ నిధికి వినతిపత్రం సమర్పించగా, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ చొరవతో రూ. 2,50,000 విలువైన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి మంజూరైంది. ఈ ఎల్ఓసిని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వయంగా మల్లేష్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,“ప్రతి పేదవాడి కష్టాన్ని ప్రభుత్వంగా మేము గమనిస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రజల ఆరోగ్యమే ప్రాధాన్యం. మల్లేష్ త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఎవరైనా ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నా, సహాయం కావాలంటే నన్ను నేరుగా సంప్రదించండి. ప్రతి ఒక్కరి వెంటే ఉండేందుకు మేమున్నాం” అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గణేష్ గుప్తా, చంద్ర రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నీరటి తన్వి రాజు, చందనవెల్లి శ్రీనివాస్, నీరటి శేఖర్, గుండాల విశ్వనాథం, పర్వతం ప్రభు, నరసింహ, పయల మల్లేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలి

తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గ పరిశీలకులు మల్లెంపాటి అప్పారావు ,
పాలేరు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొండ బాల కరుణాకర్ తిరుమలాయపాలెం ప్రజా గొంతుక



తెలుగుదేశం పార్టీని మండలంలో ఆయా గ్రామాల్లో ప్రతి కార్యకర్త టిడిపి విస్తరణ కొరకు శక్తివంచ లేకుండా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ పాలేరు నియోజకవర్గ పరిశీలకులు మల్లెంపాటి అప్పారావు పాలేరు నియోజకవర్గ కన్వీనర్ కొండబాల కరుణాకర్ పిలుపునిచ్చారు తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ లో భాగంగా, రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ ఆదేశానుసారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండల సర్వ సభ్య సమావేశం పిండిప్రోలు శివారు గ్రామం పాపాయగూడెం లో మండల పార్టీ అధ్యక్షులు నామ ప్రసాద్ స్వగృహం లో, శనివారం నిర్వహించబడినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాలేరు నియోజకవర్గ పరిశీలకులు మల్లెంపాటి అప్పారావు, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి కొండబాల కరుణాకర్ పాల్గొని గ్రామ కమిటీల ఎన్నికల విధివిధానాలను కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. అన్ని గ్రామాలలోని గ్రామ కమిటీల ఏర్పాటుకు తగు పేర్లను సేకరించడం జరిగింది. మండలం లోని వివిధ స్థాయిల నాయకులు, కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో నామా ప్రసాద్ , కొలిశెట్టి భిక్షం కొప్పులవెంకట్రావు, మల్లెంపాటి లహరిన్ , పుసులూరి రమేష్ , గొర్రెపాటి క్రిష్ణమోహన్, నరాటి బాలక్రిష్ణ, కనుమర్లపూడి రమేష్ , ఉయ్యాల ఉపేందర్ , దడిదల రమేష్ వీరెల్లి శ్రావణ్ , సూర్యనారాయణ, వల్లపిన్ని మోహన్ రావు , రమావత్ భిక్షం గుంటి వెంకన్న అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

## చౌటుప్పల్ నారాయణపూర్ మండలాలకు కృష్ణా జలాలు

శివన్నగూడెం రిజర్వాయర్ నుండి రెండు మండలాలకు కృష్ణ నీటిని తీసుకొచ్చే విధంగా ప్రణాళికలు
నీటిపారుదల శాఖ సమీక్షలు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మునుగోడు నియోజకవర్గం లోని లక్ష్మాపురం శివన్న గూడెం రిజర్వాయర్లకు కొనసాగింపుగా నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలకు నీరందించడానికి కావలసిన ప్రణాళికలు సాధ్యసాధ్యాల పై రిటైర్డ్ ఇంజనీర్స్ ఫోరం సభ్యులు, ఇరిగేషన్ అధికారులతో మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు. చౌటుప్పల్ పట్టణం వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని జనాభాకు సరిపడా తాగునీరు అందించడంతోపాటు, నారాయణపూర్ చౌటుప్పల్ మండలాల్లోని చెరువులు కుంటలను నింపి భూగర్భ జలాలను రీఛార్జి చేసే విధంగా శివన్న గూడెం రిజర్వాయర్ నుండి నీటిని తీసుకొచ్చేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ రెండు మండలాలకు నీటిని తీసుకొచ్చే విషయంలో తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ ఫోరం సభ్యుల సలహాలు సూచనలు తీసుకున్నారు. నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు, చేపట్టాల్సిన పనులపై సమీక్షలో చర్చించారు ఈ సమావేశంలో తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ ఫోరం సభ్యులు శ్యాం ప్రసాద్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి చంద్రమౌళి సత్తిరెడ్డిలతో పాటు, గట్టుప్పల్ డిఈ సురేందర్ రెడ్డి,గట్టుప్పల్ ఏఈ భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ కీర్తి పురస్కారాన్ని అందుకున్న బాల్సన్ నాయక్

ప్రజా గొంతుక న్యూస్,(మే3) సూర్యాపేట:

విజయవాడలో హెూటల్ ఐలాపురంలో పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మ శ్రీ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా విభిన్న రంగాలలో విశిష్ట సేవలు అందించిన ఉభయ తెలుగు రాష్ట్రలకు చెందిన ప్రముఖులకు ఎన్టీఆర్ కీర్తి పురస్కారాలను ముఖ్య అతిధిగా విచ్చేసిన అవనిగడ్డ శాసన సభ్యులు శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా శనివారం మాజీ టిటిడి బోర్డు సభ్యులు, హిందూ ధార్మిక సంస్థ సూర్యాపేట ప్రతినిధి ధరావత్ బాల్సన్ నాయక్ అందుకున్నారు. బలహీన వర్గాలకు చేస్తున్నా సేవల్ని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారని బాల్ సన్ నాయక్ చెప్పారు. ఈ సందర్భంగా బాల్సన్ నాయక్ కు ఎన్టీఆర్ కీర్తి పురస్కారం రావడం పట్ల మిత్రులు, గిరిజన బంధువులు, శ్రేయోభిలాషులు, కృతజ్ఞతలు తెలిపారు.

# విజయ్ దేవరకొండపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలంటూ ఫిర్యాదు

గిరిజనుల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేశారని మండిపడుతున్న యువనాయకులు చౌదరిగూడ, మే 3(ప్రజా గొంతుక)





తాజాగా విడుదల కానున్న 'రెట్రో' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లో సినీ నటుడు విజయ్ దేవరకొండ చేసిన వ్యాఖ్యలు గిరిజన సమాజాన్ని తీవ్రంగా మనస్థాపానికి గురిచేశాయి. ఈ కార్యక్రమం ఏప్రిల్ 26న జరిగింది. ఇందులో విజయ్ మాట్లాడుతూ "500 సంవత్సరాల క్రితం వారు బుద్ధి లేకుండా కొట్టుకున్నారు" అంటూ చేసిన వ్యాఖ్యలు గిరిజనులను ఉగ్రవాదులతో పోల్చేలా ఉన్నాయంటూ గిరిజన యువనాయకుడు ఆకాష్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వ్యాఖ్యలు గిరిజనుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని, ఇది ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద శిక్షార్హం అవుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు చౌదరిగూడ మండల పోలీస్ స్టేషన్లో విజయ్ దేవరకొండపై ఎస్సై విజయ్కు ఫిర్యాదు అందించారు.ఈ సందర్భంగా గిరిజన నాయకులు మీడియాతో మాట్లాడుతూ"విజయ్ దేవరకొండ వెంటనే గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ పాదాలపై పడి క్షమాపణ చెప్పాలి. లేకపోతే పోరాటాన్ని ఉద్ధృతం చేస్తాం" అని హెచ్చరించారు.



# పట్టు వస్త్రాల అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారుల నుఆశీర్వదించిన నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నాగులవంచా వేద రవి (ఆర్ ఎం పి) దంపతుల కుమార్తె రూతిక కుమారుడు వరుణ్ ల నూతన పట్టువస్త్రాల అలంకరణ కార్యక్రమం లో హుజూర్ నగర్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ సైదా హుజూర్ నగర్ పట్టణ గౌడ సొసైటీ అధ్యక్షుడు వల్లపు దాసు కృష్ణ గౌడ్ గాంధీ హాస్పిటల్ మేనేజ్మెంట్ అభిమల్ల కోటి విజయ్ కుమార్ జబ్బర్ తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు



# పర్ణశాల రామయ్యకు పునర్వసు కల్యాణం

ప్రజాగొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

శనివారం పునర్వసు నక్షత్రం సందర్భంగా పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానములో స్వామివారికి పునర్వసు నక్షత్ర కళ్యాణం ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం తిరుమంజనం నిర్వహించిన అనంతరం విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, మాంగల్య ధారణ అనంతరం కళ్యాణ తలంబ్రాలు ఘట్టములను వేద మంత్రోచ్ఛరణల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారి కళ్యాణ కార్యక్రమాన్ని తిలకించి, స్వామి వారి కల్యాణ అక్షతలు తీసుకొని పునీతులైనారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్, ఆలయ ఉప ప్రధాన అర్చకులు అమరవాది శ్రీనివాస రామానుజన్, మదన్మోహనాచార్యులు, వెంకటాచార్యులు, వేద పండితులు నరసింహచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.




# వన్ కార్నర్ మినీ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవం..

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ భార్గవి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర పట్టణంలో వన్ కార్నర్ సూపర్ మార్కెట్ రెడ్డి గార్డెన్ డివైడర్ ఎదురుగా ఈ రోజున ప్రారంభించడం జరిగింది ఈ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ యజమాని స్నేహ వల్లిని ఉద్దేశిస్తూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని కోరుకుంటూ సమాజానికి స్త్రీల అభివృద్ధి ముఖ్యమని బాధ్యతగల ప్రభుత్వ ఉద్యోగిగా నేను సైతం మహిళా సాధికారతకు ఎప్పుడు తోడ్పాటు ఇస్తానని పేర్కొన్నారు. యజమాని స్నేహ వల్లి మాట్లాడుతూ మా సూపర్ మార్కెట్లో ప్రజలకు కావలసిన నిత్యవసర సరుకులు ప్రతి ఒక్కటి కూడా సరసమైన ధరలకు లభించును. కావున ప్రతి ఒక్క వినియోగదారుడు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మా వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు చేయగలరని కోరుచున్నాము.



# సీఐ దారం సురేష్ గారిని పరామర్శించిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి సీతక్క

ప్రజాగొంతుక/ కేసముద్రం/ మే /3

కేసముద్రం మండలం పెనుగొండ గ్రామపంచాయతీ పరిధిలో కట్టుగుడానికి చెందిన ములుగు సిఐ దారం సురేష్ తండ్రి దారం వెంకటేశ్వర్లు ఇటీవలే మృతిచెందగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన లిరాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు శ్రీమతి సీతక్క ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, గూగులోత్ దస్రు నాయక్, బండారు వెంకన్న, కదిరే సురేందర్, కురెల్లి సతీష్, సిహెచ్ వసంతరావు,గ్రామ కమిటీ అధ్యక్షుడు కట్టయ్య, కాకి విజయ,వీర రెడ్డి,రావుల కొమరయ్య, కనకాల కొమరయ్య, కోయడి అశోక్, ధరం శ్రవణ్,మంగ గణేష్,శేఖర్ రెడ్డి,కనుకుల రాంబాబు,తోట అఖిల్, కార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు...

# అసాధ్యాలను సుసాధ్యం చేస్తున్న ప్రధాని మోడీ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

బోనకల మండల కేంద్రంలో దేశ ప్రధానికి పాలాభిషేకం, దేశంలో కేంద్ర ప్రభుత్వం జన గణన, కుల గణన నిర్ణయాన్ని హర్షం తెలియజేస్తూ మన ప్రియతమ ప్రధాని మన్యశ్రీ నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేసిన కుల సంఘ నాయకులు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుగులోతు నాగేశ్వరరావు పాల్గొని ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గతంలో 65 సంవత్సరాలు పరిపాలించినప్పుడు మీకు విషయం తెలిసి రాలేదా ఈరోజు మీరు కుల గణన గురించి మాట్లాడే అర్హత మీకు లేదు అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తున్నది భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం మా ప్రభుత్వ లక్ష్యం అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రతి పేదోడికి చివరి వరకు కూడా ఫలాలు అందాలనే ఉద్దేశంతోనే ఆ ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వీరపనేని అప్పారావు గంగుల నాగేశ్వరరావు బెల్లంకొండ సంగీత జిడుగు వెంకటేశ్వర్లు, వజ్రాల మల్లాచారి నోముల శ్రీనివాసరావు, నరసింహారావు, పద్మారావు, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అరుణమ్మ కు హార్దిక శుభాకాంక్షలు...


జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక ):




రేపు మహబూబ్ నగర్ ఎంపీ డీకే. అరుణమ్మ బర్త్డే సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలిపిన దేశ ప్రముఖులు దేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్మ, ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఒడిశా గవర్నర్ కంభపాటి హరిబాబు, కేంద్రం రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్, మిస్టర్ ఫర్ స్టేట్ డిఫన్స్ సంజయ్ సేత్ పాటు పలువురు ఎంపీ లు తమ తమ అధికారిక లేఖల ద్వారా ఎంపి డీకే. అరుణమ్మ కు తమ శుభాకాంక్షలు తెలిపారు.డీకే. అరుణమ్మ ఆయు రారోగ్యాలతో కలకాలం తుల తూగాలని ఆకాంక్షించారు అభగవంతుని ఆశీస్సు లతో డెకి. అరుణమ్మ మరింత ఉన్నత స్థానాలకు చేరాలన్నారు.

# జర్నలిస్ట్ తిరుమల్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన డిజెఎఫ్ అధ్యక్షులు కాషాపోగు జాన్...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అంగన్ వాడి టీచర్ అనంత, జర్నలిస్టు తిరుమల్ 11వ పెళ్లి రోజు వేడుకలు దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాషాపోగు జాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంత తిరుమలల్ దంపతులిద్దరికీ పూలమాల సాలువతో సత్కరించి స్వీట్లు తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా డిజేఫ్ అధ్యక్షులు కాషాపోగు జాన్ మాట్లాడుతూ..వివాహమనేది జీవితంలో చాలా పెద్ద ఘట్టం. ప్రతీ ఒక్కరి జీవితం వివాహం ముందు వివాహం తరువాతగా ఉంటుంది. భార్య లేదా భర్త జీవితంలోకి రాగానే అప్పటి వరకున్న ప్రపంచం, తరువాత ఉన్న ప్రపంచం వేరు. ఇక వారితోనే సుఖసంతోషాలన్నింటినీ పంచుకుంటాం. జీవితం ముగిసిపోయేంతవరకు మనవెన్నంటి ఉండేది జీవిత భాగస్వామే. కాబట్టి పెళ్లిరోజు ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ప్రముఖ్యం కలిగి ఉంది. అంగన్ వాడి టీచర్ గా అనంత, జర్నలిస్టుగా సమాజానికి మరణ సేవలు అందించాలని తెలియజేస్తు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకొని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రజనీకాంత్, కిరణ్ కుమార్విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐఎన్టియుసి 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలో చిరు వ్యాపారుల సంఘం ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఐఎన్టియుసి 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచందర్ పాల్గొని కేక్ కట్ చేసి ప్రభుత్వ హాస్పిటల్ లో పెషేంట్లకు పండ్లు,బ్రేడ్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్బంగ వారు మాట్లాడుతూ ఈ ప్రాంతం లో వివిధ పరిశ్రమలలొ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కార్మికులకు రక్షణ కల్పించె విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంత కార్మికులకు ఐఎన్టియుసి ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎండి చాంద్ పాషా,మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్,చిరువ్యాపారుల సంఘం ఐఎన్టియుసి అధ్యక్షులు బోధుల యాదగిరి,ఎమ్మార్పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి,పెయంటింగ్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు బండమీది ఎల్లయ్య,బోయ మల్లేష్,సాతిరి రమేష్ బాబు,ఎండి హాజి,పింజర వినోద్,అలిసేరు బాలరాజు శోభన్, బోయ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రిక విడుదల

కుల్కచర్ల,ప్రజ గొంతుక న్యూస్:



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని పెద్ద గేట్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో కొడంగల్ నియోజకవర్గం బొమ్రాస్పేట్ మండల పరిధిలోని ఏర్పుమల్ల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి, భారతరత్న,బోధితత్వ యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ భీంరావు అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రికను కుల్కచర్ల మండల, గ్రామ దళిత సంఘాల ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ దళిత జాతి కోవిదుడు,భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని స్థానిక మండల సంఘం నుండి అధిక సంఖ్యలో ఏర్పు మల్ల గ్రామానికి వెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల దళిత సంఘం సలహాదారులు తుప్పలి వెంకటేశం, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్,దళిత సంఘం మాజీ అధ్యక్షులు జట్టిగల్ల వెంకటయ్య,పంచాయతీ కార్యదర్శి సాలేటి రవికుమార్,నాగని ఆంజనేయులు,ఘంటసాల పెంటయ్య,తుప్పలి వెంకట్ రాములు,పోటీ శ్రీనివాస్,దండు వెంకట్,బుర్ర బాబు,మేకుల భీంసేన్,పోతగల బాలకృష్ణ,కొడుదుటి భాను, దోరపల్లి శ్రీనివాస్,తుప్పలి బాలకృష్ణ,సాలేటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట నూతన తహసిల్దార్

బాధ్యతలు స్వీకరించిన సి హెచ్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అర్థి మరియు దాడువైల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అర్థిదారులు

ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట ప్రతినిధి) రాజు యాదవ్



జమ్మికుంట మండల నూతన తహసీల్దారు గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ రాజును శనివారం రోజున స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అర్థి మరియు దాడ్వాయిల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే రైతు సోదరులు ప్రజలు వారి సమస్యల పట్ల అలసత్వం లేకుండా తక్షణమే పరిష్కరించాలని తహసిల్దార్ రాజును కోరారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డ శ్యాం కుమార్ కందాల తిరుపతి అర్థిదారులు మర్రి రాంరెడ్డి ఎగిత అశోక్ మర్రి తిరుపతి గుత్తి కుమార్ గౌడ శ్రీనివాస్ కొండారి రవీందర్ సతీష్ శ్రీనివాస్ మోహన్ పాపిరెడ్డి అర్థిదారులు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి...

టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్దొ డి వెంకట్ రాములు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక): దండకారణ్యంలో కేంద్ర ప్రభుత్వం



చేపట్టిన ఆపరేషన్ కగారును వెంటనే ఆపివేయాలని టిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది. గత కొన్ని సంవత్సరాలుగా ఆపరేషన్ కగారు పేరుతో ప్రభుత్వ మిలటరీ బలగాలు మోహరించి ఆదివా సీలను గిరిజనులను వారికి మద్దతునిస్తున్న మావోయిస్టులను ఊచకోత కోసిన కోస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటికే వందలాది మంది ఆదివాసీలు గిరిజనులు దండకారణ్యంలో బలగాల కాల్పుల్లో బలైపోయారు. అక్కడ జరుగుతున్న యుద్ధాన్ని ఆపాలని దేశవ్యాప్తంగా మేధావులు ప్రజాసామికవాదులు శాంతి కాముకులు కోరుతున్న విషయం తెలిసిందే. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలపై శాంతి చర్చలు జరపమని ఆదివాసీలపై జరుగుతున్న ధమనకాండ%శీ% ఆపమని కోరుతూ ప్రభుత్వాలకు విన్నవిస్తూ అనేక సభలు సమావే శాల ద్వారా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టుతున్నారు. ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ వరంగల్ లో 27న జరిగిన సభలో బహిరంగంగా ప్రజల మాటగా ప్రజల తరపున ఆపరేషన్ కగారును ఆపమని నక్సలైట్లతో చర్చలు జరపమని వారి అభిప్రా యాలను కూడా పరిగణలోకి తీసుకోమని వారి కోరికని మన్నిం చమ ని కేంద్ర ప్రభుత్వానికి ప్రజల మాటగా ప్రజల ఆమోదంతో బహిరంగ లేఖ రాస్తానని విన్నవించడం జరిగింది. ప్రకృతి వనరులను కాపాడుకోవడానికి గిరిజనులు చేస్తున్న పోరాటంలో గిరిజనులనే బలి చేయటం సమంజసం కాదని ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆ ప్రభుత్వాలే పెట్టుబడిదారులకు దోచిపెట్టడానికి సిద్ధమై ఆదివా సీలపై యుద్ధాన్ని చేస్తున్నాయని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో దేశంలో జరుగుతున్న అంతర్ యుద్ధాన్ని ఆపవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం పై ఉంది ఒకవైపు బార్డర్లో సరిహ ద్దుల్లో కాపలా కాయ వలసిన సైన్యం భారత పౌరులను చంపడం సమంజసం కాదని పౌర హక్కుల సంఘా లు గత అనేక సంవత్స రాలుగా కోరుతున్నాయి. అది శాంతి భద్రతల సమస్య కాదని ఆదివాసీలకు దక్కవలసిన వనరులను ఇతరులకు దోచిపెట్టడానికి చేస్తున్న కుట్రలో భాగమే నని మేధావులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా బహుళ జాతి సంస్థలకు అటవీ సంపదను అక్కడున్న వనరులను అక్కడున్న ఖనిజాలను అక్కడున్న సర్వసంపదలను కట్ట పెట్టడానికి వారి ప్రయోజనాలను కాపాడడానికి చేస్తున్న ప్రయత్నంగా ఈ ఆపరేషన్ జరుగుతున్నదని ప్రజల్లో బలంగా ఉంది ప్రభుత్వాలపై నమ్మకం కుదరడానికి గిరిజనులను కాపాడుకోవడానికి ఆదివాసీలను అంతం కాకుండా చూడడానికి వెంటనే ఈ ఆపరేషన్ ఆపాలని టిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది అందులో భాగంగా రేపు గద్వాలలో జరగబోయే ప్రజాసంఘాల శాంతి సభను జయప్రదం చేయమని మేధావులను పార్టీలను ప్రజా సంఘాలకు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు విజ్ఞప్తి చేశారు.

# కేటిదొడ్డి:బాధితులకు అండ

ఆర్థిక సహాయం అందజేశారు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 3 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలంలోని నిన్న షార్ట్ సర్క్యూట్తో అబేదా బేగం ఇల్లు, షాపు బూడిద అయిపోయాయి. విషయం తెలుసుకున్న చిన్న రాములు గౌడ్ ఇంటిని పరిశీలించి, వస్త్రాలను ఆర్థికపరంగా డబ్బులను అందజేసి ధైర్యం చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. సుమారుగా ఇంటి అవసర వస్తువులు, బీరువాలో ఉన్న డబ్బులు, బంగారం, షాప్ లో ఉన్న బట్టలు, చెప్పులు అంచనా వేస్తే రూ. 9 నుంచి రూ. 10 లక్షల వరకు ఆర్థికంగా నష్టపోయారన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం నూతన భూ-భారతి చట్టాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

ప్రజా గొంతుక ఎలిగేడు




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన భూభారతి చట్టం అమలుపై సదస్సు నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలు జారీ చేశారు. ఎలిగేడు మండలంలోని పైలెట్ ప్రాజెక్టు కింద భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ భూ సమస్యలకై సదస్సు నిర్వచించి భూ సమస్యలు ఏమైనా ఉంటే ప్రజల నుంచి దరఖాస్తు స్వీకరిస్తామని ఎలిగేడు తాసిల్దార్ బసిరుద్దీన్ తెలిపారు. ఎలిగేడు తాసిల్దార్ టీం వన్ ఆధ్వర్యంలో ఎలిగేడు గ్రామంలో మే 5, 6 తేదీలలో లాల పల్లె గ్రామంలో మే 7, 8 నారాయణ పల్లి గ్రామంలో మే 9, 12 శివ పల్లి గ్రామంలో మే 13,14 తేదీలలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తామని తాసిల్దార్ బషీరుద్దీన్ తెలిపారు. కలెక్టరేట్ సూపర్డెంట్ (తాసిల్దార్ క్యాడర్) యక్కన్న ఆధ్వర్యంలో టీం టూ కింద, మే 5 ,6 నర్సాపూర్ గ్రామంలో, మే 7, 8 సుల్తాన్పూర్ గ్రామంలో మే 9 ,12 లోక పేట గ్రామంలో 13, 14 కలెక్టరేట్ నాయబ్ తాసిల్దార్ ఆధ్వర్యంలో టీం త్రీ కింద దూళికట్ట గ్రామంలో మే 9 ,12 ,... మే 13 ,14 రాములపల్లి గ్రామంలో మే 15 ,16 ముప్పిరి తోట గ్రామంలో 17,19 తేదీల్లో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తామని తాసిల్దార్ బసీరుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, ఎలిగేడు తాసిల్దార్ బసిరుద్దీన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.....

# గన్ని బ్యాగులు లేక రైతుల అవస్థలు

ప్రజా గొంతుక /మల్దకల్


జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు అమ్మకానికి తెచ్చిన వడ్లను తరలించేందుకు గన్ని బ్యాగులు లేక కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఏ రోజుకు ఆ రోజు వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన అనంతరం గోదాములకు తరలించేందుకు తగినన్ని గన్ని బ్యాగులను ఏర్పాటు చేయాల్సిన పౌరసరఫరాల శాఖ అసలు పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపించారు. తాము కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం ఎక్కడ పోయాలో అర్థం కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే గాలి వానలతో శతమతమవుతున్న రైతులకు చివరకు కొనుగోలు కేంద్రాలలో కూడా ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గన్ని బ్యాగులను స్టాక్ ఉంచి రైతులకు మేలు చేయాలని కోరుతున్నారు.



# అంజన్న సన్నిధిలో భక్తుల రద్దీ

ప్రజా గొంతుక /మల్యాల

మల్యాల మండలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకునేందుకు శనివారం భక్తులు వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చారు. దీంతో ఆలయంలో రద్దీతో భక్తుల సందడి నెలకొంది. స్వామివారికి తల నీలాలు సమర్పించి,కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం సందర్భంగా రాగి చెట్టు వద్ద దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.




# ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు...





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,బచ్చన్నపేట ప్రెస్ క్లబ్ (రి.నెంబర్ 272/2023) అధ్యక్షుడు జంగిలి సాయిబాబా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లా సందీప్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో, జర్నలిస్టులతో కలిసి పాల్గొని శాలువలతో సన్మానించి, కేకు కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకు వారదులుగా ఉండే జర్నలిస్టులు సమాజ సేవకు ఎంతో ముఖ్యమని ప్రముఖ జర్నలిస్ట్ జంగిలి సాయిబాబా ఇంకా ఎన్నెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారికి ఈ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలుతెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజిరెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, మధు కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపు బాలరాజు, సిద్దులగుట్ట డైరెక్టర్ సూత్రపు రామకృష్ణ, బోయిన కొండ స్వామి, హరికృష్ణ, అఖిల్ మాల, జంగిటి సిద్ధులు, సూర్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్ట్ తిరుమల్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

## తెలియజేసిన డిజెఎఫ్ అధ్యక్షులు కాషాపోగు జాన్

ప్రజా గొంతుక/ జోగులాంబ గద్వాల జిల్లా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అంగన్ వాడి టీచర్ అనంత, జర్నలిస్టు తిరుమల్ 11వ పెళ్లి రోజు వేడుకలు దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాషాపోగు జాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంత తిరుమలల్ దంపతులిద్దరికీ పూలమాల సాలువతో సత్కరించి సీట్లు తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా డిజేఫ్ అధ్యక్షులు కాషాపోగు జాన్ మాట్లాడుతూ..వివాహమనేది జీవితంలో చాలా పెద్ద ఘట్టం. ప్రతీ ఒక్కరి జీవితం వివాహం ముందు వివాహం తరువాతగా ఉంటుంది. భార్య లేదా భర్త జీవితంలోకి రాగానే అప్పటి వరకున్న ప్రపంచం, తరువాత ఉన్న ప్రపంచం వేరు. ఇక వారితోనే సుఖసంతోషాలన్నింటినీ పంచుకుంటాం. జీవితం ముగిసిపోయేంతవరకు మనవెన్నంటి ఉండేది జీవిత భాగస్వామే. కాబట్టి పెళ్లిరోజు ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ప్రముఖ్యం కలిగి ఉంది. అంగన్ వాడి టీచర్ గా అనంత, జర్నలిస్టుగా సమాజానికి మరణ సేవలు అందించాలని తెలియజేస్తు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకొని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రజనీకాంత్, కిరణ్ కుమార్విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ఓని భాస్కర్ "జన్మదిన వేడుకలు"

-19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ జన్మదిన వేడుకలు
-ఘనంగా సన్మానించిన డివిజన్ ప్రజలు సన్నిహితులు

వరంగల్, మే 03 (ప్రజా గొంతుక):గ్రేటర్ వరంగల్ నగరంలోని 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భర్త ఓని భాస్కర్ జన్మదిన వేడుకలు డివిజన్ లోని కాశీబుగ్గలో ఘనంగా నిర్వహించడం జరిగింది. డివిజన్లోని పలువురు ఓని భాస్కర్ ను శాలువాలతో మరియు పూలమాలలతో సన్మానించి కేక్ కటింగ్ చేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఓని భాస్కర్ మాట్లాడుతూ.. తన జన్మదినం సందర్భంగా పలువురు తనపై చూపించిన ప్రేమకు తన జన్మదినాన్ని పురస్కరించుకొని తనకు ప్రత్యేక సన్మానం చేసినందుకు గాను పలువురికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లకొండ గోపి, శంకర్, జంగాలపల్లి రాజు, ఇనుముల ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ కళలు మహోన్నతమైనవి

## - పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 03 ( ప్రజాగొంతుక ) : కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఎస్.వీ. జీ. కళావర్షిణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్యాన్స్, మ్యూజిక్, ఆర్ట్స్ అండ్ యోగా కేంద్రంతోపాటు మామ్స్ టచ్ పేరిట ఏర్పాటు చేసిన పసి పిల్లల సంరక్షణ కేంద్రాన్ని ముఖ్యఅతిథిగా పీఏసీ ,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయ కళలు మహోన్నతమైనవి అని, పిల్లలకు చిన్నప్పటి నుంచే సంప్రదాయ, శాస్త్రీయ నృత్యకళల్లో శిక్షణ ఇప్పించాలని సూచించారు.భారతీయ వారసత్వ సంపదలైన శాస్త్రీయ సంగీతం, నృత్యం యోగా తదితర కళలను భావితరాలకు అందించాలన్నారు. పిల్లలు కళారంగంలో ప్రావీణ్యం పొందే విధంగా బాల్యం నుంచే తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. వైవిధ్యానికి నిదర్శనమైన మన కళలను పరిరక్షించుకోవాలని, ఆ దిశగా కృషిచేస్తున్న ఎస్.వీ. జీ. కళావర్షిణి లాంటి సంస్థల సేవలు అభినందనీయమని %ూూజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు డా. శ్రీదేవిరాగి, ఎస్వీజీ కళావర్షిణి సంస్థ వ్యవస్థాపకురాలు సంధ్యారాణి, స్థానిక నాయకులు చాంద్ పాషా, బాలరామ్ యాదవ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 03 ( ప్రజాగొంతుక ) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. మియాపూర్ పరిధిలోని మియాపూర్ డివిజన్ పరిధిలోని డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ, కృష్ణ సాయి ఎనక్లేవ్, జనప్రియ వెస్ట్ సిటీ,ప్రశాంత్ నగర్, న్యూ ప్రశాంత్ నగర్ కాలనీలలో రూ.2 కోట్ల 28 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు బిటి రోడ్ల నిర్మాణం పనులకు కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# దళిత యువకుడిపై దాడిని ఖండిస్తున్నాం...

## వెంటనే వారిని అరెస్టు చేయాలి



ప్రజా గొంతుక/చేర్యాల మతిస్థిమితం లేని దళిత యువకుడిపై మతోన్మాద శక్తులు దాడి , బట్టలు ఊడదీసి కొడుతూ ఊరేగించిన వారిపై తగు చర్యలు చేపట్టాలని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు డిమాండ్ చేశారు. చేర్యాల మండలంలోని వేచారేని గ్రామంలో దేవుడి విగ్రహాన్ని అవమానించాడని ఎలా దాస్ నగర్ కు చెందిన మతిస్థిమితం లేని దళితుడైన అజయ్ అనే యువకుడి పై మతోన్మాద శక్తులు దాడి చేయడం సరికాదు.. దేవుడి విగ్రహాన్ని అవమానిస్తే వెంటనే సదరు యువకుడ్ని పోలీసులకు అప్పగించాలి కానీ తాళ్లతో కట్టేసి కొట్టడమే కాకుండా ప్రధాన రహదారిపై ఊరేగిస్తూ బట్టలు ఊడదీసి దాడి చేయడం ఏమిటని అన్నారు. వందేమాతరం అంటేనే దేశంలో ఉండాలని. జై శ్రీరామ్ అంటేనే ఈ ఊరిలో ఉండాలని విచక్షణ రహితంగా కొడుతూ బూతులు తిడుతూ ఇంత దారుణంగా ప్రవర్తించిన వారిని. బిజెపి. విశ్వహిందూ పరిషత్. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు. ఇందులో పాల్గొన్న మిగతా వారిని వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు. మరియు అటెండ్ మర్డర్ కేసు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు .చట్టారీత్యా చర్యలు తీసుకోలేని పక్షంలో . బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు. రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్. చెన్నూరి రవీందర్. వాన రాసి శేఖర్. సిరిపాటి శ్రీనాథ్. పర్వతం తిరుపతి. పర్వతం రాములు. కడమంచి కనకయ్య. కడమంచి అంజి . మోతే స్వామి. నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి పాత్రికేయ సోదరసోదరీమణులకు ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి ప్రతినిది, మే 03 ( ప్రజాగొంతుక ) : పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు,పత్రికా స్వేచ్ఛపై అవగాహన కల్పించటానికి ప్రతి సంవత్సరం మే 3న నిర్వహించబడుతున్నా సందర్భంగా ప్రజలందరికీ సమాజానికి అద్దంలా,వార్తలను నిష్పాక్షికంగా ప్రజలకు అందిస్తూ సమాజంలో అవినీతి,అన్యాయం వంటి విషయాలను వెలుగులోకి తెస్తున్న విలేకరులు పత్రికా స్వేచ్ఛను కాపాడి,ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తున్నందుకు %ఎ% శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,స్టాండింగ్ కమిటీ సభ్యులు.. హృదయపూర్వక ధన్యవాదాలు,శుభాకాంక్షలు తెలిపారు.

# దళిత యువకుడు పై దాడి చేసిన ఆర్ఎస్ఎస్

## బజరంగ్ దళ్ గుండాలను కఠినంగా శిక్షించాలి



ప్రజా గొంతుక/జనగామ సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన బేడ బుడగ జంగాలకు చెందిన దళిత యువకుడు ఊపిరి అజయ్ కుమార్ పై బిజెపి ఆర్ఎస్ఎస్ బజరంగదళ్ గుండాలు విచక్షణ రహితంగా దాడి చేసి చిత్రహింసల గురిచేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో ప్రజా సంఘాల సమావేశం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ పాల్గొని మాట్లాడుతూ హనుమాన్ టెంపుల్ లోకి అక్రమంగా ప్రవేశించాడు అనే నేపంతో దళిత యువకుడ్ని కర్రలతో కొడుతూ అర్ధ నగ్నంగా ఊరేగించి గుడి గోడకు కాళ్లు చేతులు కట్టేసి విచక్షణ రహితంగా అతనిపై దాడి చేయడం హేమమైన చర్య అన్నారు. జైశ్రీరామ్ భారత్ మాతాకీ జై అని అనాలంటూ చిత్ర హింసలు పెడుతూ మరో ఉత్తరప్రదేశ్ లాగా వ్యవహరించారన్నారు. చేర్యాల ప్రాంతం పోరాటాల గడ్డ చైతన్యం కలిగిన ఇలాంటి గడ్డపై ఇలాంటి ఘటన జరగడం చేర్యాల చరిత్రలో మొట్టమొదటిది అన్నారు. ఈ దాడికి పాల్పడిన బిజెపి ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ గుండాలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు అలాగే అటెంటు మర్డర్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సురేష్ నాయక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోతుకనూరి ఉపేందర్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమా, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న లు పాల్గొన్నారు